జగిత్యాల మార్కెట్ ధరలు

జగిత్యాల టౌన్, జనవరి 8: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మక్కలు క్వింటాల్‌కు రూ.1,701–1,701 చొప్పున ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి టీ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంటీయూ 1010 రకం ధాన్యానికి రూ. 1,951–2081, హెచ్ఎంటీ రూ.2,901–2,901, జైశ్రీరాం రూ. 3,025 చొప్పున ధరలు లభించినట్లు వివరించారు.

దుబ్బ రాజన్న ఆలయంలో టెండర్లు

సారంగాపూర్, జనవరి 8: పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం ఆలయ అధికారులు టెండర్లను నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పనకు సీల్డ్ కొటేషన్స్ టెండర్లు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత సీల్డ్ కొటేషన్స్ బాక్స్ విప్పి పరిశీలించారు. పలువురికి టెండర్లను అప్పగించారు. మరికొన్ని టెండర్లను వాయిదా వేసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్, ఎంపీపీ కోల జమున, ప్రజాప్రతినిధులు బొడ్డుపెల్లి రాజన్న, ఆకుల జమున, ఆలయ ఈవో అనూష పాల్గొన్నారు.

స్వచ్ఛతలో మెరిసిన కోరుట్ల

- జాతీయ స్థాయిలో ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ అవార్డుకు ఎంపిక
- అధికారుల పనితీరుకు నిదర్శనం

కోరుట్ల మున్సిపాలిటీ స్వచ్ఛతలో మెరిసింది. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రకటించిన బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత మున్సిపల్‌గా ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ అవార్డుకు ఎంపికైంది. పట్టణాన్ని మలమూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చేసిన కృషికి ఫలితం దక్కింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో భాగంగా స్వచ్ఛత అవార్డులను కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ ఆదివారం ప్రకటించగా కోరుట్ల పట్టణాన్ని ఓడీఎఫ్ ప్లస్ ప్లస్‌గా గుర్తింపు పొందింది. – కోరుట్ల, జనవరి 8

స్వచ్ఛత మిషన్ కార్యక్రమంలో భాగం గా కోరుట్ల మున్సిపాలిటీ దక్షిణ భారత స్థాయిలో స్వచ్ఛత పోటీల్లో అవార్డు కోసం పోటీ పడింది. ఇటీవల పట్టణంలో పర్యటించిన కేంద్ర బృందం స్థానికంగా ఉన్న కాలనీలను సందర్శించింది. బహిరంగ మల మూత్ర విసర్జన అంశంలో స్థితి గతులపై సర్వే నిర్వహించింది. పట్టణంలోని 22,115 నివాస గృహల్లో మరుగుదొడ్లు ఉన్న విషయాన్ని నిర్ధారించుకుంది. పట్టణంలో బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లలో వసతులను పరిశీలించింది. సుందరీకరించిన మోడల్ టాయిలెట్లలో పరిశుభ్రత చర్యలు, కేర్ టేకర్ల నియామకం, నిర్వహణపై కేంద్ర బృందం సంతృప్తి చెందింది.

అధికారుల పనితీరుకు నిదర్శనం

స్వచ్ఛ కోరుట్ల లక్ష్యంగా అధికారుల సమష్టి కృషికి ఫలితం దక్కింది. పట్టణంలోని నివాస గృహల నుంచి సెప్టిక్ ట్యాంకు క్లీన్ చేసి తెచ్చిన వ్యర్థాలను పట్టణ శివారులోని మానవ వ్యర్థాల శుద్ధీకరణ (ఎఫ్ఎస్‌టీఎఫ్) కేంద్రానికి తరలించి శుద్ధి చేసి ఎరువుగా మార్చడం, ఎరువును హరితహారం మొక్కలకు వినియోగించడం చేశారు. మానవ వ్యర్థాలను తరలించేందుకు మున్సిపల్ లైసెన్స్ కలిగిన నాలుగు డిస్లడ్జింగ్ వాహనాలను సమకూర్చారు. కోరుట్లలోని ముఖ్య కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఎనిమిది పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేసి, అందులో మహిళల కోసం రెండు టాయిలెట్లను ప్రత్యేకంగా కేటాయించారు. పట్టణ శివారులో ఉన్న చెరువుల్లో పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగింపు, టాయిలెట్ 2.0పై అవగాహన సదస్సులు, ర్యాలీలు, క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్ నిర్వహించారు. పబ్లిక్ టాయిలెట్లు వినియోగించుకోవాలని యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులతో పట్టణవాసుల్లో చైతన్యం తీసుకురావడం వంటి కార్యక్రమాలు నిర్వహించి సత్ఫలితాలు సాధించారు. వీటిలో చెరువులు, నీటి శుద్ధీకరణకు 1175 మార్కులు, ఓడీఎఫ్ ప్లస్ ప్లస్‌కు 725, ఓడీఎఫ్ ప్లస్‌కు 525, ఓడీఎఫ్‌కు 325 మార్కులు వచ్చాయి. కోరుట్ల పట్టణ జనాభా 33 వార్డుల్లో 75,458 ఉండగా, నివాస గృహాలు 25,430, శానిటేషన్ సిబ్బంది 202 మంది ఉన్నారు.

కోరుట్లలోని మద్దుల చెరువులో వ్యర్థాలను తొలగిస్తున్న ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది (ఫైల్)

సమష్టి కృషితోనే అవార్డుకు ఎంపిక

సమష్టి కృషి ఫలితంగానే జాతీయ స్థాయిలో కోరుట్ల మున్సిపాలిటీ ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ అవార్డుకు ఎంపికైంది. మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజాప్రతినిదులు, ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది. కోరుట్లను స్వచ్ఛతలో మేటిగా నిలపడమే లక్ష్యంగా మరిన్ని అవార్డుల కోసం అందరి సహకారంతో ముందుకెళ్తాం.

- రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ (కోరుట్ల)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కోరుట్ల కౌన్సిలర్లు

సన్నాహక సమావేశంలో ప్రజాప్రతినిధులు

కోరుట్ల, జనవరి 8: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుతో కలిసి కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు గుండోజి శ్రీనివాస్, జిందం లక్ష్మీనారాయణ, సజ్జు, పేర్ల సత్యం, అన్వర్, నాయకులు బలిజ రాజరెడ్డి, బట్టు సునీల్, దాసరి రాజశేఖర్, బద్ది మురళి తదితరులున్నారు.

అర్చకుల వేతనాలు ఇప్పించండి

దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

పెగడపల్లి, జనవరి 8: అర్చకులకు ధూపదీప నైవేద్య వేతనాలు ఇప్పించాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డికి డీడీఎన్ జిల్లా సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి వేతనాలు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని డీడీఎన్ జిల్లా సంఘం అధ్యక్షుడు నాగరాజు మహేంద్రాచారి పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు అల్వాల ఆత్మారాం, శ్యాంశర్మ, ఫణీంద్రశర్మ, నర్సింహమూర్తి, సత్యనారాయణ, భానుకిరణ్, కుమార్ తదితరులున్నారు.

దేవస్థానం క్యూలైన్లో భక్తులు

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జనవరి 8: ధర్మపురి క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువైంది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని పట్టె నామాలు, కోరమీసాలు సమర్పించారు. అన్నదానం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవస్థాన సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించాలని వినతి

మేడిపల్లి, జనవరి 8 : భీమారం మండలం దేశాయిపేటలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్‌లో పోయిన భూములు ఆన్‌లైన్‌లో కనబడాలని, రైతుబంధు, రైతుభీమా వర్తించాలని కోరుతూ సర్పంచ్ నాంచారి స్వప్న– రాజేందర్ సోమవారం జగిత్యాలలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ యాస్మిన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలో వడ్ల అమ్మకం చేసేటప్పుడు ఇబ్బందులు జరుగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
Rizee is hiring Sales Executives Female and Male to work in Warangal, Karimnagar and mahabubnagar. Qualification: GRADUATION OR POST GRADUATION, Experience 0-1 year, Basic pay plus, travel expenses and incentives based on Sales done. Please share your resume to hr@rizee.inRizee contact no:
7075448813

CHANGE OF NAME
★I, SUNKE CHANDRAIAH, S/o. RAJAIAH, R/o. 2-84, Chinnapur, Buggaram, Jagityal, TS, Have changed my name As SUNKE CHANDU, S/o. RAJAIAH
NT-319321

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ముందస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల టౌన్, జనవరి 8: జిల్లా కేంద్రంలోని శివ వీధి, కృష్ణానగర్‌లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూళ్లలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి సంక్రాంతి పండుగ విశిష్టను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌వీ పాఠశాలలో

మల్యాల, జనవరి 8: మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలో గల ఎన్ఎస్‌వీ (ఆల్ఫోర్స్) పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోగి మంటలు కాగారు. రంగవల్లులు వేశారు. హరినాథుల వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జగ్గసాగర్ పీహెచ్‌సీ తనిఖీ

మెట్‌పల్లి రూరల్, జనవరి 8: జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ల్యాబ్ నిర్వహణ, మందుల రికార్డులను తనిఖీ చేశారు.

'అపరిశుభ్రం చేయద్దు'

కోరుట్ల, జనవరి 8: పబ్లిక్ టాయిలెట్‌లను అపరిశుభ్రం చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని కొత్త బస్టాండ్ ఇన్‌గేట్ సమీపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మూత్రశాలను పరిశీలించారు. మూత్రశాలలో మల విసర్జన చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, జనవరి 8: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులకు వేములవాడకు చెందిన గొల్లపల్లి సంజయ్–సుమలత దంపతులు రూ.25,116 నగదును ఆలయ పూజారి నాగరాజు రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

గోదాదేవి - రంగనాథుల కల్యాణం

కథలాపూర్, జనవరి 8 : కథలాపూర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి – రంగనాథుల కల్యాణం సోమవారం కనుల పండువగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించాలి

- రాష్ట్ర స్థాయి ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలి
- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ప్రజావాణితో పాటు పలు అంశాలపై అధికారులతో సమీక్ష

ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 8: ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల కోసం ప్రతి మండలంలో పదెకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో జిల్లాకు సంబంధించిన దరఖాస్తులు, ఇంటర్నేషన్ స్థాయిలో పాఠశాలల కోసం స్థల సేకరణ, ప్రజాపాలన, ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలపై సంబంధిత అధికరులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాకు సంబంధించిన 60 అర్జీలు వచ్చాయని, వీటికి సంబంధిత శాఖలకు పంపించామని, అధికారులు పరిశీలించి అర్జీ దారుడికి సమాచారాన్ని అందించడమే కాకుండా కలెక్టరేట్‌కు సైతం నివేదిక అందించాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి అర్జీలపై ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలాల్లో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల స్థాపించడం కోసం ప్రతి మండలంలో పదెకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి నివేదించాలని, ఆయా రెవెన్యూ డివిజనల్ అధికారులు పరిశీలించి ఎలాంటి సమస్యలు లేని భూ వివరాలను ప్రతిపాదించాలని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తుల డేటాఎంట్రీ వేగవంతం చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 3.25లక్షల దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుల ఎంట్రీ సవ్యంగా నిర్వహించాలన్నారు. డాటా ఎంట్రీని సంబంధిత అధికారులు, మండల, నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ వారం రోజుల్లోగా ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 22 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు, మార్పులు చేర్పులను నిర్ణీత గడువులోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి ప్రచారం నిర్వహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు బీఎస్ లత, టీఎస్ దివాకర, ఆర్డీవోలు నర్సింహమూర్తి, మధు, భూసేకరణ స్పెసల్ డిప్యూటీ కలెక్టర్ జీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు అల్పాహారం

విద్యార్థులకు మధ్యాహ్న అల్పాహారం ప్రారంభిస్తున్న ఇంటర్ విద్యాధికారి, ప్రజాప్రతినిధులు

సారంగాపూర్, జనవరి 8: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న అల్పాహారం కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బీ నారాయణ ప్రారంభించారు. ఇప్పటి నుంచి వార్షిక పరీక్షల వరకు విద్యార్థులకు మధ్యాహ్న అల్పాహారం అందిస్తారని డీఈవో పేర్కొన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేశ్, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప–రమేశ్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారానికి నిత్యావసర వస్తువులు

మల్యాల, జనవరి 8: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులు తమ సొంత ఖర్చులతో మధ్యాహ్నం అల్పాహారం కార్యక్రమానికి ఇటీవల శ్రీకారం చుట్టగా, పూర్వ విద్యార్థి దొంతరవేని శేఖర్ తనవంతు సహాయంగా విద్యార్థులకు నిత్యావసరాలు అందజేశాడు. తాను చదువుకున్న కళాశాలపై మమకారంతో 100 కేజీల బియ్యం, 5 లీటర్ల వంటనూనె, 2 కిలోల పప్పుతో పాటు నిత్యావసర సరుకులను అందించాడు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు రచన, సంధ్య, అత్తినేని శ్రీనివాస్, శ్రీకాంత్, కాశవేని శ్రీనివాస్, భాసని నరేశ్, నవాబ్, యాముల శ్రీనివాస్, రాము, భాను, యువ నాయకులు దాము, వేణు, కీసర గణేశ్, చందు, గడుగు రఘు, అనిరుధ్, అలంకార్, తదితరులు పాల్గొన్నారు.

నర్సన్న ఆలయంలో అంబారిపేట్ ఎమ్మెల్యే పూజలు

బీర్‌పూర్ ఆలయంలో పూజలు చేస్తున్న అంబారిపేట్ ఎమ్మెల్యే వెంకటేశ్

సారంగాపూర్, జనవరి 8: బీర్‌పూర్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సోమవారం హైదరాబాద్‌లోని అంబార్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకునారు. అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: పట్టణంలో అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బోగ శ్రావణి

జిల్లాలోని పలుచోట్ల శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపించిన శ్రీరాముడి అక్షింతలతోపాటు శ్రీ రాముడి చిత్రపటం, కరపత్రం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. – జగిత్యాల నెట్‌వర్క్, జనవరి 8

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ధర్మపురి, జనవరి 8: ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో సోమవారం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగబట్ల దినేశ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ శిబిరంలో ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 32 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి ఉచిత బస్ సౌకర్యం కల్పించి రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాయిని సత్యనారాయణ, కార్యదర్శి తిరుపతి, కోశాధికారి సిరుప రాజయ్య, మాజీ అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్, సంగి ఆనంద్, డాక్టర్ రామకృష్ణ తదితరులున్నారు.

సత్తక్కపల్లి శివారులో పాదముద్రల కలకలం

పాదముద్రలు

మెట్‌పల్లి రూరల్, జనవరి 8: మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లి శివారులో ఓ అడవి జంతువు పాదముద్రలు కలకలం రేపుతున్నాయి. సోమవారం సత్తక్కపల్లి శివారులోని ఉసికెగుట్ట అటవీ ప్రాంత సమీపంలోనొ ఓ రైతు మక్క తోటలో పాదముద్రలను గుర్తించి, చిరుతపులిదన్న అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆందోళన చెందిన గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారమందించారు. ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హఫీజొద్దీన్, బీట్ ఆఫీసర్ శివరాజ్ వెళ్లి పాదముద్రలను పరిశీలించారు. ఇది చిరుతపులిది కాదని, హైనా(తోడేలు) పాదముద్రలని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నిరంతరం నిఘా పెడుతామని, గ్రామస్తులు భయాందోళనకు గురికావొద్దని అటవీ అధికారులు సూచించారు.

కొండాపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

వెల్గటూర్, జనవరి 8 : ఎండపల్లి మండలం కొండాపూర్‌లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్ కుమార్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రావు హనుమంతరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించండి

జగిత్యాల టౌన్, జనవరి 8: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వంట కార్మికులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్‌లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పది వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, వంట కార్మిక సంఘ నేతలు మునుగోరి హన్మంతు, వెన్న మహేశ్, చుక్క లక్ష్మీరాజం, సంగారం భూమయ్య, చొప్పరి గంగాధర్, కొంకు భాగ్య, కూన సరస్వతి, చెన్నవేణి దశరథం, బీ లత పాల్గొన్నారు.

తలనీలాల టెండర్లపై అనాసక్తి

కొండగట్టులో మరోసారి వాయిదా పడే ఛాన్స్

మల్యాల, జనవరి 8: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో భక్తులు సమర్పించే తలనీలాల సేకరణకు టెండర్లు రాలేదు. దీంతో మంగళవారం నిర్వహించే బహిరంగ వేలం కమ్ టెండర్, ఈ– టెండర్ సైతం వాయిదా పడనుంది. ఈ విషయమై ఆలయ ఈవో టంకశాల వెంకటేశంను వివరణ కోరగా ఇప్పటికే మూడు సార్లు టెండర్ ప్రక్రియను నిర్వహించగా ఎవరూ టెండర్లు సమర్పించకపోవడంతో వాయిదా పడిందని, మరోసారి టెండర్లకు పిలువగా ఆసక్తిదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో నాల్గోసారి వాయిదా పడనుందన్నారు. తలనీలాల టెండర్ ప్రక్రియలో జరిగిన పరిణామాలను దేవాదాయ ధర్మాధాయ శాఖ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా నివేదించనున్నామన్నారు.

రేపు మల్యాల ఎంపీపీపై అవిశ్వాస బలపరీక్ష

మల్యాల, జనవరి 8: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల10న ఎంపీపీపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై బలపరీక్షను జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి నేతృత్వంలో నిర్వహించనున్నారు. డిసెంబర్ 20న మల్యాల మండలానికి చెందిన 10 మంది ఎంపీటీసీలు అవిశ్వాసం కోరుతూ వినతిపత్రం అందజేయగా, ఆర్డీవో ఆదేశానుసారం ఎంపీడీవో వెంకటేశం అవిశ్వాస బలపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీలకు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మండంలోని ఎంపీటీసీల బృందం క్యాంప్‌నకు తరలివెళ్లగా, విశ్వాస బలపరీక్ష నెగ్గుతుందో ? వీగిపోతుందో చూడాలి.

ఘనంగా సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన

సరస్వతీమాత విగ్రహం

రాయికల్, జనవరి 8: చర్లకొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ అల్లకొండ సుదర్శన్–పద్మ దంపతుల సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి–లక్ష్మీనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ ఎం వెంకటేశ్, ప్రధానోపాధ్యాయుడు నరేశ్, ఉపాధ్యాయులు జితేందర్, శ్రీకాంత్, అనూష, రాణి, నాయకులు ఆకుల రాజేందర్, దేవుని నారాయణ, పల్లికొండ రమేశ్, జగసంద్రపు ధర్మపురి, ఎర్రోజు ప్రవీణ్, బీ సంతోష్, మర్రిపెల్లి నారాయణ, భూపతి హరీశ్, బెల్లాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల మోడల్ స్కూల్ సందర్శన

కొడిమ్యాల, జనవరి 8: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను సోమవారం ప్యానల్ టీం సభ్యులు (జిల్లాలోని వివిధ మో